కథానిక:

# పరారీ

శ్రీ వి. వరదాచారి

ఆయన చాల పేర్ప్రతిష్ఠలుగల సన్యాసి. సన్యాసికి పేరుప్రతిష్ఠ లనగానే కథ అడ్డంగాదిరిగి విషమాలంకారఘట్టంలో బడింది వ్యవహారం అంతా. ప్రపంచసంబంధాన్ని తెగదెంపులు చేసుకుపోయిన మహనీయునితో ప్రపంచం ముడివేసుకుంటే మాత్రంవుపయోగం ?

'కాషాయాంబరమాత్రేణ యతిః పూజ్యో న సంశయః' ఈ వాక్యాన్ని బట్టి సన్యాసినా కంటబడితేనమస్కరించే మాట నిజం. కాని వెదుక్కుంటూ నే వెళ్లనలాటి వారికొరకు. నా కసలు సన్యాసు లంటే నమ్మకంతక్కువ. అందుకు కారణాలు లేకపోలేదు. ఊరూ నాడూ ఏకమయిందీయన్ని గురించి ఒకగొప్పవాడున్నాడంటె యింక ఎంత వింతవిశేషాలూ ఆవ్యక్తికంట గట్టడానికాలోచించదు లోకం. బట్టతలకు మోకాలికి ముడిబెట్టదగ్గ సంఘటనలైనా "దుష్కరం కిం మహాత్మనాం" లాంటి అర్థాంతరన్యాసల సమర్థనతో సరిపుచ్చుతుంది.

కొందరాయ నసలన్నంతినడన్నారు. మరికొందరు నీళే ముట్టడన్నారు. మరికొందరు వాయుభక్షకు డన్నారు, కొంద రాయనకు నిద్ర లేదన్నారు. కొందరు రాత్రంతా సమాధిలో వుంటారన్నారు. కొందరాయన రాత్రులు ఎచటికో వెడతారన్నారు. కాఫీ ఆధారని కొందరంటే రాత్రిళ్లదీ వుండదని మరికొందరన్నారు. ఇలా ఆయన ఆహారవిహారాల్లో బయల్వెడలిన పుకార్లతో తల దిమ్మెత్తింది నాకు.

మొన్న మంత్రిగారు వచ్చి చూచిపోయినారని ఒకరంటే, కలెక్టరుగారు వారికి దేవాయతనం కట్టించే ఏర్పాట్లు చేసామన్నారని మరొకరు. ప్రాణాచారాలతో గొడ్రాలు బిడ్డనుకన్నదట. మొక్కులతో విడివడ్డ సంసారాలెన్నో ముడిబడ్డాయట. స్వాములవారి పేరుచెబితే దయ్యాలు తల్లడిల్లుతాయట. భూతప్రేతపిశాచాలకు గుండె దిగులట. కుచేలులు కుబేరులయారంటున్నారు. ఇలావ్యాపించిన వింతవార్తలతో తెలుగునాడుఉట్టూతలూగింది.

మాదో కుగ్రామం. అయినా మా గ్రామంలో విజ్ఞానసాగరంలాంటి ఒక విదుషీమణి వున్నది. గంగాభాగీరథీసమానురాలు. అదృష్టవతియైన ఈమె కల్యాణంముందా తిరుకల్యాణంముందా అన్నట్లు భర్తగతించాడు. భర్తచావుతో ముండైనా స్వతంత్రమబ్బింది. భర్తతో సంసారబంధం తెగినా సంసారబంధాన్ని లోకానుగ్రహంకొరకు స్వీకరించింది. ఆమె 'వార్ధక్యహేతోర్వయసానవేన' అన్నధర్మశాస్త్రానుసారంగడించినధనంలో కొంత పాపపరిహారంగా తీర్థయాత్రలు మొదలగు వాటికి ఖర్చుబెడుతున్నది. ఈ సన్యాసిని ఈమె సేవించడమే గాక ఇంటింటికి వెళ్లి చెప్పిరావడం మొదలుబెట్టింది ఈ యనమహత్తును. ఈమె చెప్పే వార్తాలహరితో మావూరు వారిహృదయాల్లో గంగవెర్రులెత్తాయి. ఆ బాలగోపాలం వెళ్లి చూచివచ్చారు స్వామిని. వారి అనుభవాలూ చిత్రవిచిత్రాలుగానే కన్పించాయి. నాకు కాస్త తీరిక చేసుకు నేనూ బయలుదేరా చూచిరావడానికి. ఏపుట్టలో ఏపామున్నదో ఎవరుచెప్పగలరు!

మావూరి జియ్యరమ్మవారి రికమండేషన్తో గర్భగుడివరకూ వెళ్లాను నేను. సాములార్ని సేవించాను. సేవాపరాయణురాలైన ముప్పదేళ్ల ముదితనొకతు కచట చూచాను. ఇతరులుచెప్పినట్లు గాక అతను పండ్లు తినడం, పాలు తాగడం నేచూచాను. కాషాయాంబరాలనండి,పట్టు పీతాంబరాలనండి అలాటివస్త్రాలు కట్టాడు. ఒకరిద్దరు పరిచారికలూ వున్నారు. దర్శనాభిలాషులుగాని సేవాపరాయణులు కాని పగలు ఒంటిగంట అయేటప్పటికి సద్దుమణుగుతారు. మళ్లా మరుదినమే స్వాములవారి దర్శనం. ఈ కాలమంతా వారెలా వినియోగిస్తున్నారంటే అల్లిక కథలు చాలా వుంటాన యిది తెలుసుకోవాలనుకున్నాను.

అచటికి వెళ్లిన వారానికల్లా పెద్దపట్టెవర్థనాలుంచుకు శాలువ గప్పి భాగవత దశమస్కంధం వీరరాఘవ వ్యాఖ్యతో పుచ్చుకువెళ్లి ఓ మూలకూచుని పారాయణం మొదలుపెట్టాను. వారంతిరగలా పారాయణ ఫలందక్కిందా అన్నట్టు కరణంగారు నన్ను పలకరించారు. కరణంగారంటే ఎవరో గాదు, ఈ సన్యాసిగారెవరి తోటలో వెలిశారో, ఏసరీ యాశ్రమనిర్వహణంలో ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారో వారు. 'మీరెవరు ఎందుకెచటనుంచి వచ్చార'ని అడిగారు. నన్ను నావృత్తాంతం చెప్పి ఏవో కుటుంబం చిక్కులుంటాన, తన్నివారణకై. మహిమాన్వితులయిన స్వాములవారి సన్నిధిని పారాయణచేయ వచ్చానని చెప్పాను. నాకు భుక్తికి ఏదైనా ఏర్పాటుచేయించమని అడిగా. చూస్తా అని వెళ్లారు.

కరణంగార్ని గూర్చి ఒక్క మాట.- 'ఏరండోపి ద్రుమాయతే' చెట్టులేనిచోట ఆముదపు వృక్షంలా ఈ కుగ్రామానికీయన ధనవంతుడూ, బుద్ధిమంతుడూ. ఈయన సరంటే సరి, బేసంటే బేసి. సాములవారినిగూర్చి ముందు ప్రచారం ప్రారంభించిం దీయనే.

తర్వాత కొద్దిరోజులకే ఇప్పుడు సాములార్ని సేవిస్తున్న యోగిని వచ్చింది. ఈ యోగి హిమాలయాల్లో సిద్ధిబొంది వచ్చారనీ, తాను బ్రహ్మకపాలం వెళ్లి 10 ఏండ్లముందీయన్ని దర్శించాననీ, అప్పటికీ నేటికీ ఆయనలో మార్పులేదనీ యిలా తల ముక్కలుగావివేవో అల్లింది. మొత్తంమీద యోగినీయోగుల పూర్వాశ్రమం ఎట్టిదో ఎవరికీ తెలియదు. ఈమెగారు, కరణంగారి మంచితో నాకు అచంచలమైన స్థానం లభించింది అచట.

కొద్దిరోజులు గడిచాక పారాయణ వేళ నా ముందో పళ్లెం బెట్టుకు కూచునేవాణ్ని. సాములార్ని చూచి వెళ్లేవారో కానీ నాకూ వేసేవారు. ఎవరైనా నావైపు చూస్తే చాలా జోరుగా చదివేవాణ్ని. కొందరు వయస్సుమళ్లినవారు వినేందుకు కూచునే

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

వారు. అఖండంగా చెప్పేవాణ్ని, నే చెప్పేదంతా పుస్తకంలో వుందాం టే అది వేరేవిషయం. కాసో వీసమో రాలేట్టుంటే ఇక ఎంతహం గామా అయినా చేసేవాణ్ని. ఈవిధంగా నాకూ గడించే అవకాశం దొరికింది.

నావద్దనున్న ఒక్క శక్తితో ఆశ్రమవాసుల్ని ఆకర్షించాను. దయామయుడైన భగవంతుడు నోటితో బ్రతికే అవకాశం నాకిచ్చాడు. చెప్పకపోయినా ఏ మూల నున్నదో ఓపె త్తనం బుజాన వేసుకుని ఎవరూ జాగ్రత్తగా చేయనట్టు-నేనే మహా చేస్తున్నట్టు అరుస్తూండేవాణ్ని. ఆ ఆశ్రమంలో నే నేమూల మాట్లాడినా ఆశ్రమం అంతా దద్దరిల్లేది. కాసు వీసం అడక్క యింత శ్రద్ధగా అరుస్తున్నందుకు మెహర్బానీగా కరణంగారు నా పళ్లెంషబ్బులో చెయి జొనపలా. కరణంగారు వస్తున్నారని తెలిసిందో నావొళ్లు నాకే తెలియకుండా అరిచేవాణ్ని, ఎంతో హంగామా చేసేవాణ్ని. ఆయనదగ్గరకు రాగానే ఎంత వినయం నిజాని 'కతివినయంధూర్తలక్షణం'. అయినా నా వైదగ్ధ్యాన్నింత వర్ణించడం మంచిది గాదని తెలుసు, ప్రపంచానికిదంతా తెలిసే దలా!

2 వందల జనాభాకుమించని ఆ వూరు వేలాదివేల కొవాస భూమయ్యింది. పట్టుమని పదియిళ్లులేని ఆ వూళ్లో ఎమూలా అద్దె గుడెసెలే. అప్పుడప్పుడూ ఇదో స్థలభోగం అనుకునేవాణ్ని.

ఇలా ఒకటి రెండేళ్లు గడిచాయో లేదో సాములారి చుట్టూ యోగినులసమాజం పెరిగిపోయింది. సన్యాసివాడికి డబ్బెందుకని కొందరు, ఆడవాళ్లంతా ఎందుకని మరికొందరు నోటికివచ్చినట్టు పల్క బయలుదేరారు. ఇవి ఆశ్రమంలోనూ నలుమూలలా వ్యాపించాయి.

ఇచట మరోవ్యక్తినిగూర్చి రెండు మాటలు చెబుతాను: ఈగ్రామస్థులకు వెచ్చములిచ్చే బచ్చు సుందరమ్మనే ఒక కోమటి పడుచు. నేతిబీరకాయలో నెయ్యి, కర్పూరచక్రకేళిలో కర్పూరం ఎంత నిజమో ఈమెలో సౌందర్యమంత యథార్థం. ఈమెకు తెలిసిందల్లా మంచిగానో చెడుగానో కాసుగడించడమే. ఈమెమాటలతో చేసే మహాదానాలకు చేతలు బుద్ధిగరువుతుంటాయి. సాములారువచ్చిన తొలినాళ్లలో కొద్దిపెట్టుబడితో ఓ టెంకాయలంగడి పెట్టింది. పెట్టుబడిలో కరణంగారి సాయం చాలావుంది. సాంబ్రాణి పళ్లు పూలు మొదలయిన సరంజామాతో యిపుడు బ్రహ్మాండమయిన అంగడయింది. కరణంగారి బాకీ తీరింది. జాడీలు, రాచిప్పల మొదలయిన వాటితో మరో అంగడ పెట్టి ఈ రెండేండ్లలో షుమారు పదివేలు సంపాదించింది. కరణంగారు ఈమె తెలివితేటలుగూర్చి, మంచినిగూర్చి, ఒకటేమిటి చివరకామె సౌందర్యాన్నిగూర్చి కూడా నాతో పలుసార్లు చెప్పారు. నాకట్టు బొట్టు జుట్టు చూచినల్లురితో పాటే మే భ్రమపడిందే. నాకు కొంచెం సహాయంగావుండేదీ సుందరమ్మ ఆగ్రామంవెళ్లినతొలిరోజుల్లో.

ఆశ్రమానికి ప్రవాహంలా రాబడివస్తున్నది. యాత్రికులు రావంథాళిగా వస్తూనే వున్నారు. వెండి బంగారాలు చాలా సంచితాలయాయి.

ఒకరోజు కపరకపరచీకటితో చిన్నగాలివాన ప్రారంభించింది. ఎవరియిళ్లలో వారు సుఖనిద్రాముద్రితులయినారు. ఈశుభసమయాన పిట్టలు బుగ్గమన్నాయి. సాములారు తన పరిచారికరాలయిన యోగినితో ఐరన్‌సేఫులోని లక్ష్మీవిశిష్టులై మరియొకచోట వెలిశారు.

ఎవరి జాగ్రతలో వారున్నారు. అంశుమాలి పరాకులేక ఉదయించాడు యథాప్రకారం. ఆశ్రమాంగణములు మాత్రం చలనవిరహితంగా వున్నాయి. జనం అదో వింతగా విరగబడ్డారు చూడ్డానికి. తలుపు గడియల లాగే వున్నాయి. సన్యాసి సిద్ధి బొందాడన్నారు. కరణంగారు గ్రామాంతరంలోవుంటే కబురుపెట్టారు. 24గంటల్లో ధర్మకర్త వచ్చారు. తలుపు తీశారు. ఇంకేముంది 'బొందితో కైలాసమన్నా' రచటి యోగినులు. కామినీకనకాలతో కైలాసగమనందుర్ఘట మన్నారు మరికొందరు. ఇదేదో పరారీ అన్నారు భక్తిలేనివారు. నాకిదంతా చిదంబరరహస్యంలా కన్పించింది.

నేనుబిఖాణాఎత్తక తప్పదిక. ఈచిదంబర రహస్యం బట్టబయలయే సుమహూర్తందిదగ్గరి యాత్రార్థులు రావడం తగ్గించారు. నేనూ కరణంగారు సుందరమ్మ ఒకనాటిరాత్రి ఆశ్రమం వూసెత్తుకుమాట్లాడ్డం మొదలుపెట్టాం. సుందరమ్మందిదభీమని, 'కరణంగారి ఘటనా ఘటన సామర్థ్యంగానీ యిదంతా సంతులమ్మప్రజ్ఞాగాని సన్యాసివాడి సర్వజ్ఞత్వంగాదు' అని. ఉలిక్కిపడ్డాను అడగ్గా అడగ్గా ఓనాడు సుందరమ్మ వొట్టుపెట్టించుకుని నాచేత యిలా చెప్పింది :

కరణంగారు మాలా పాయింటు తెలిసినవారు. వ్యవహార రంగంలో చిక్కులకు అందెవేసిన చేయి. సంపాదనలో సాపాటీ బాపతే. మద్రాసు హైకోర్టు దావాలకు వెళ్లినపుడల్లా ఓ ముసలమ్మ హోటల్‌లో దిగేవారు. S S L C పాసయి, విశారద పాసయి ఉద్యోగానికి వెతికే ఓ కడపజిల్లా వైదీకాయనను ఆహోటల్‌లో కలిశారు. దురదృష్టవశాత్తు ఊష్టింగు వచ్చిన ఓ పంతులమ్మ అటకువచ్చింది. ఈమె రాక కాకతాళీయము. వీరు మువ్వురూ సంపాదన కాలోచించిన ఉపాయం ఫలితమే కరణంగారితోటలలో సాములారు నెలవడం మొదలు పరారీవరకు జరిగిందంతా. సాములారు పూజా పురస్కారాలతో రెండేండ్లు సుఖంగా గడిపాడు. చాపాచదరా చంకనేసుకు పరారీ అయిన సాములారివద్ద వెండి బంగారాలు గాని, కాష్ గాని 7-8 వేలవరకుంటుంది. పంతులమ్మ బ్రతుకుతెరువుకు చాలినంత ముందే గుంజింది. కరణంగారి ధర్మమాంటూ నేనూ కాళ్లా చేతులా ఎంతలేదన్నా ఐదువేలదాకా గడించాను. కరణంగారి సంపాదనకు గణనేమిటి? తమరూ వూరుకున్నట్లు లేదు, అన్నది. ఆశ్చర్యచకితుడనై 'నల్లురితోపాటు నారాయణా' అన్నాను. మరో గోజుగడవకముందే ఏదో గడించిన తట్టాబుట్టాతో నేనూ నాయిల్లు చేరాను. ★

---

# శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు

అరవ ముద్రణము : వెల రూ 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)

ఆంధ్రగ్రంథమాల.

---

# రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్లవెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0.) తలంతా తెల్లబడితే రు. 5-0-0 (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు. 100 బహుమానం. పూర్తి విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.

**Bharat Kalyan Aushadhalaya**

Post Bag No 6725, Calcutta. (A P(